అన్నమయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

'పది'లమే

టెన్త్ ఫలితాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు ఆశావహమైన స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలో కడప నాలుగు, అన్నమయ్య జిల్లా 15వ స్థానంలో నిలిచాయి. కడప నాలుగో స్థానంలో నిలవడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవలి ఇంటర్ ఫలితాల్లో కడప అట్టడుగున నిలిచిన నేపథ్యంలో టెన్త్ ఫలితాల్లో మెరుగైన పనితీరును కనబరచడం ఉపశమనాన్ని కలిగించాయని చెప్పవచ్చు. టెన్త్ ఫలితాల్లోనూ బాలికలదే జోరు కనిపించడం గమనార్హం. ఏదేమైనా టెన్త్ ఫలితాల్లో ఉత్తమ స్థానాల్ని కైవసం చేసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధి కార యంత్రాంగం ప్రశాంతంగా ఊపిరిపీల్చుకుందని చెప్పవచ్చు.

- రాష్ట్రంలో నాలుగో స్థానంలో కడప
- 15వ స్థానంలో అన్నమయ్య జిల్లా
- అన్నమయ్యలో 72.05 శాతం, కడపలో 79.43 శాతం ఉత్తీర్ణత
- పలువురు విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

లక్ష్మీచేతన, కడప (596)

సాయిప్రియాంక, కడప (592)

లోహిత, కడప (595)

టి.వి. మధుశాలిని, రాజంపేట, (592)

టి. రిషితరెడ్డి, కోడూరు (594)

హాసిని, రాజంపేట (592)

జ్ఞాపిక పీలేరు (593)

ధర్మతేజ, కోడూరు (591)

పి. నవ్య, పీలేరు (593)

మహ్మద్ తాలిబ్, పీలేరు (591)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి/యంత్రాంగం

టెన్త్ ఫలితాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు ఉత్తమ ఫలితాలను సాధించాయి. కడప జిల్లాలో 79.43 శాతం ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. అన్నమయ్య జిల్లా 72.05 శాతం ఉత్తీర్ణతతో 15వ స్థానంలో నిలిచింది. 2022-23 ఏప్రిల్‌లో నిర్వహించిన టెన్త్ పరీక్షలకు కడప జిల్లాలో 27,097 వేల మంది హాజరయ్యారు. ఇందులో 14,060 మంది బాలురు హాజరు కాగా 10,892 మంది పాసయ్యారు. బాలికలు 13,137 మంది హాజరు కాగా 10,632 మంది ఉత్తీర్ణత సాధి ంచారు. బాలికలు 81.55 శాతం, బాలురు 77.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2020లో కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో టెన్త్ ఫలితాలు అగమ్య గోచరంగా మారిన సంగతి తెలిసిందే. 2021లో ఉమ్మడి కడప జిల్లా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆరవ స్థానం, 2022లో ఏడవ స్థానంలో నిలిచింది. తాజా ఫలితాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 79.43 శాతం ఉత్తీర్ణత శాతంతో నాలుగవ స్థానంలో నిలవడం విశేషంగా ఆకర్షిస్తోంది.

జిల్లాలోని 36 మండ లాల పరిధిలోని 589 పాఠశాలలకు చెందిన 27,211 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికితోడు ఓఎస్ ఎస్‌సి కింద 91 మంది పరీక్షలకు హాజర వుతున్నారు. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా 27,097 మంది విద్యా ర్థుల్లో 973 మంది ప్రయి వేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఇందులో 202 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కేటగిరీలోని బి.కోడూరు మం డలానికి చెందిన గోవిందా యపల్లి జిల్లా పరిషత్ పాఠశాల సున్నా ఫలితాల స్థానంలో నిలి చింది. దీంతో జిల్లాలో మిగిలిన 201 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉతీర్ణత సాధించడం గమనార్హం.

కడప జిల్లాలో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మున్సిపల్ హైస్కూళ్లకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారితో పోటీ పడడం విశేషం. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం ప్రాంతానికి చెందిన శీలాహరిణి 590 మార్కులు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని ఎద్దుల వెంకట సుబ్బమ్మ హైస్కూల్‌కు చెందిన సోమల వెంకట రామశరణ్య 590 మార్కులు సాధించడం గమనార్హం. కడప నగరానికి చెందిన విద్యార్థులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కడప పట్టణంలోని వికాస్ హైస్కూల్‌కు చెందిన బాజంత్రి లక్ష్మీచేతన 596 మార్కులు, సాయిబాబా స్కూల్‌కు చెందిన షేక్ రైసా ఫాతిమా 595 మార్కులు, బాలవికాస్‌కు చెందిన వులవపల్లి లోహిత 595 మార్కులు వరుస క్రమంలో నిలిచారు. వీరితోపాటు టాప్ టెన్ స్థానాల్లో కడప, వేంపల్లి, ప్రొద్దుటూరు, ఖాజీపేట బద్వేల్ మండలాలకు చెందిన విద్యార్థులే నిలవడం గమనార్హం.

అన్నమయ్యలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు

రైల్వేకోడూరు : పట్టణంలోని విక్టరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. రిషితారెడ్డి 594 మార్కు లతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు, ధర్మతేజ 591 మార్కులతో రాష్ట్ర స్థాయి ఏడవ ర్యాంకు, వివేక్ 589 మార్కులతో రాష్ట్ర స్థాయి 9వ ర్యాంకు సాధించారు. **పీలేరు:** పది ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన జ్ఞాపిక 593 మార్కులు, రాఫియా అజ్మీ 587 మార్కులు సాధించినట్లు శ్రీ చైతన్య స్కూల్ ఎజిఎం డాక్టర్ ఎన్.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సుమన్ గౌడ్, అకాడమిక్ డీన్ జానకీరామ్ పేర్కొన్నారు. విఎస్ఎన్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పోతంశెట్టి నవ్యశ్రీ 593 మార్కులు, పి. మొహమ్మద్ తాలీబ్ 591 మార్కులు, ఇ.దివ్య 589 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ వి.మాధవి తెలిపారు. **రాజంపేట అర్బన్ :** రాజు హైస్కూల్‌కు చెందిన ఎస్.హాసిని 592 మార్కులు, మధు శాలిని 592 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని పాఠశాల సిఇఒ, హెడ్మాస్టర్, అకడమిక్ ఇన్చార్జులు మోహన్‌రెడ్డి, రఘురామరాజు, శేషారెడ్డి, లోయర్ ఇన్‌ఛార్జి హబీబ్ తెలిపారు. రాహిత్య లక్ష్మి 589 మార్కులు, ఎస్.నిషిత సాయి 586 , ఎస్.యశస్విని 584, ఎం.హలేఖ్య 583 కె.ధరణి, ఇ.కోమల్ వర్మ 582 , ఎస్.సాధిక్ 581 మార్కులు సాధించారని తెలిపారు.

రామశరణ్య ప్రొద్దుటూరు (590)

మునీశ్వరరాజు , రాజంపేట, (590)

హరిణి, ప్రొద్దుటూరు (590)

పి. వివేక్, కోడూరు పీలేరు (589)

దివ్య, పీలేరు, (589)

కెజిబివిల్లోనూ ఉత్తమ ఫలితాలు

జిల్లాలోని 17 కెజిబివి పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాయి. ఇంటర్ ఫలితాల్లో సింహాద్రిపురం పాఠశాలల్లో సున్నా ఫలితాలు సాధించిన సంగతి తెలిసిందే. టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం. ఏదేమైనా జిల్లాలోని కెజిబివి మొదలుకుని గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో రాణించడం గమనార్హం.

పదకవితా పితామహుడు అన్నమయ్య : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

పదకవితా పితామహుడు, తొలి తెలుగు వాగ్గేయ కారుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులని కలెక్టర్ గిరీష అన్నారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల చిత్రపటానికి కలెక్టర్, డిఆర్ఒ సత్యనారాయణ, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగ భూషణం, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పద కవితా పితామహుడిగా ప్రసిద్ధి చెందిన అన్నమయ్య తొలి తెలుగు వాగ్గేయ కారుడని అన్నారు. తన జీవితాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి కైంకర్యానికి అంకితం చేసిన ధన్యజీవన్నారు. అనేక సాంప్రదాయాల్లో రచనలు చేసిన తర్వాత పదకర్తలకు మార్గదర్శకుడు అయ్యారన్నారు. మనుషులంతా సమానమేనని అన్నమయ్య తన కీర్తనల ద్వారా తెలిపారన్నారు. అన్నమయ్య రచించిన 32 వేల కీర్తనలలో కేవలం ఆధ్యాత్మిక భావాలే కాకుండా కులభేదాల నిరశన, సామాజిక స్పృహ, మానవీయ విలువలు ఎన్నో ఉన్నాయన్నారు. అన్నమయ్య వాడింది ప్రజల భాష అని కొనియాడారు. ఆ సాహిత్యంలో ఉన్న ఎన్నో జానపద బాణీలు, దేశ్య పదాలు, పలుకుబడులు, సామెతలు, జాతీయాలు అన్నమయ్య కవితాసౌం దార్యానికి, స్వచ్ఛమైన భావసంపదకు దృష్టాంతా లన్నారు. అంతటి మహనీయుని జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్

మాట్లాడుతున్న ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ప్రజాశక్తి - పుల్లంపేట

బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తిప్పాయపల్లె రెవెన్యూ గ్రామ పంచాయతీలోని బావికాడపల్లి ఎస్‌టి కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడికి వెళ్లకుండా పొలాలలో పనికి వెళుతున్న, గొర్రెల మేపకానికి వెళుతున్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బావికాడపల్లి ఎస్‌టి కాలనీని జగనన్న ఎస్‌టి కాలనీగా పేరు మార్చాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఎస్‌టి గ్రామ ప్రజలు శంకర్ నాయక్‌కు నీటి సమస్య గురించి వివరించారు. తక్షణమే 24 గంటల్లోగా నీటి సమస్యకు పరిష్కారం చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని ఆదేశించారు. గ్రామ ప్రజలకి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు ప్రతి ఒక్కరికీ అందజేయాలని తహశీల్దార్‌కు ఆదేశించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తిన మండల అధికారులు తక్షణమే స్పందించాలని అన్ని శాఖల మండల అధికారులను శంకర్ నాయక్ ఆదేశించారు. శంకర్ నాయక్‌ను ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి పూలమాల వేసి, శాలవాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ ప్రకాశం, ఎంఇఒ రంగనాథయ్య, ఎపిఎం, ఎపిఒ, విఆర్ఒ సోమశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల అధికారులు, మండల ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : 'గడికోట'

ప్రజలతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీ 24వ సచివాలయం, 33వ వార్డులోని ఇందిరమ్మ కాలనీ, మున్సిపల్ వర్కర్స్ కాలనీలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయాలని ప్రజలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడంలేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపించారు. వీధులలో నెలకొన్న సనస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల లోనూ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సిఎం జగన్ నిలుస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహామాన్, స్థానిక కౌన్సిలర్ జ్యోష్న, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, అన్నయ్య, ఆంజనేయులు, వెంకటేష్ కొలిమి ఛాన్‌బాష, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, కొత్తిమీర ప్రసాద్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్స జానం రవీంద్రా యాదవ్, జమాల్, హెచ్ఎం డిగ్రీ కళాశాల అధినేత జమాల్, శ్రీనివాసులు, కో-ఆప్షన్ అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, గువ్వల జగదీష్, జావీద్, అమీర్ పాల్గొన్నారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ : పీడీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భవతులు, బాలింతలు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని జర్రావారిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. ప్రతి రోజు పాలు, గుడ్లతో పాటు భోజనాన్ని అందించాలన్నారు. నిత్యం గర్భవతులకు కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు పరిశీలించాలని, కాన్పులన్నీ ప్రభుత్వాసుపత్రిల్లోనే జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో సిడిపిఒ భారతి, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, వైసిపి నాయకులు ఆనంద, చంద్రశేఖర్, రవి, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

వైసిపి పాలనతో రాష్ట్రం భ్రష్టు పట్టింది

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి పాలనతో రాష్ట్రం భ్రష్టు పట్టిందని, రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్ల వెనక్కు వెళ్లిందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శుక్రవారం రాయచోటి పట్టణంలోని 24వ వార్డు టిడిపి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక వైసిపి పాలనకు నిరసగా రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన మూడు సంవత్సరాలలో రాష్టంలో కొనసాగిస్తున్న అవినీతి, అరాచక, నియంతృత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సామాన్యులు ప్రతినిత్యం ఉపయోగించే నిత్యావసర సరుకులతో పాటు పెట్రోల్‌చ డీజిల్, విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడమేగాక చెత్త, ఇంటి, నీటి పన్నులు వసూలుచేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు ఇండ్లు నిర్మిస్తున్నామని వైసిపి ప్రభుత్వం ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జగనన్న కాలనీల పేరుతో నివాసానికి పనికిరాని ప్రాంతాలలో అధికారులు ఇంటి పట్టాలిస్తే లబ్ధిదారులు అక్కడ ఇల్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వమే చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష ,పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్‌వలి రూరల్ అధ్యక్షులు, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్, క్లసర్ ఇన్‌ఛార్జి సాయి ప్రతాప్, వీరభద్ర స్వామి గుడి మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ఇనాముల్లా, బాబురెడ్డి, గంగాధర్, న్యూ ఆంధ్ర ముబారక్, అమావాస్య రెడ్డెయ్య, ఇలియాజ్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న రమేష్‌రెడ్డి

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డిపిఒ ధనలక్ష్మి

పంచాయతీల్లో చెత్త సంపదను సృష్టించండి : డిపిఒ

వాల్మీకిపురం: మండలంలోని అన్ని పంచాయతీల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపదను సృష్టించాలని అన్నమయ్య జిల్లా డిపిఒ ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని అయ్యవారిపల్లి, జర్రావారిపల్లి పంచాయతీల్లో పర్యటించి, చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జర్రావారిపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ, వారికి అవసరమైన సేవలు అందించాలన్నారు. గ్రామాలు పచ్చధనం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపదను సృష్టించడం వలన పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఇఒపిఆర్‌డి శకుంతల, పంచాయతీ సెక్రటరీ అశ్విని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

రాజంపేట అర్బన్: ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న సాయి విద్యాలయ, అక్షర పాఠశాలలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాలకు పాల్పడుతూ సాయి విద్యాలయ, అక్షర పాఠశాలలు కట్టిన బ్యానర్లను శనివారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తొలగించి ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్ల కోసం ప్రచారాలకు పాల్పడుతూ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నా మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ముందస్తు అడ్మిషన్లకు ప్రచారాలకు ఎవరు పాల్పడిన చర్యలు తీసుకుంటామని డిఇఒతో పాటు విద్యాశాఖ అధికారులు, జిఒ విడుదల చేసి పత్రికా ప్రకటనలలో పేర్కొన్నా మండల విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందో ళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయకులు కార్తీక్, ఉపేంద్ర, అఖిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహ

జెఎన్‌టియు ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటిలో జెఎన్‌టియు టెక్నికల్ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో నిర్వహించిన కళాశాల వార్షికోత్సవం, ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అప్పటి లక్కిరెడ్డిపల్లె ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి తో కలసి తాను పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు విన్నవిస్తే, వైఎస్ఆర్ సానుకూలంగా స్పందించి పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేశారని చెప్పారు. ప్రస్తుతం ఈ కళాశాలలో 240 మంది విద్యార్థులు రెండు కోర్సులలో విద్యను అభ్యసిస్తుండడం అభినందనీయమన్నారు. ప్రపంచంతో పోటీ పడ కలిగే సత్తా విద్యార్థులు సంతరించుకోవాలన్నారు. సాంకేతికత రంగంలో విప్లవాలు సృష్టిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతోందన్నారు. పీజీ కేంద్ర ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తయిందని చెప్పారు. యూనివర్సిటీ మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులుకు కృషి, పట్టుదల, శ్రమ ఆయుధాలన్నారు. అత్యాధునిక ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను విద్యార్థులకు అందిస్తున్న జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉద్యోగాలు పొందే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ప్రిన్సిపాల్ శివ శంకర, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, స్కిల్ డేవెలెప్మెంట్ జిల్లాఅధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆర్‌టిఐగా అమీర్‌బాష

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్‌టిఐగా రేపల్లె అమీర్‌బాషను అధిష్టానం నియమించిందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీర్‌బాషకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీర్‌బాష మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చినందుకు ఆర్‌టిఐ లక్ష్మయ్యకు, పిసిసి అధ్యక్షులు రుద్రరాజుకు, మీడియా చైర్మన్ తులసిరెడ్డికి, రాయచోటి ఇన్‌ఛార్జి అల్లాబకాస్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖదీర్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, దినకర్ పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్ అందజేత

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన సెవెన్ హిల్స్ మెడికల్ స్టోర్ అధినేత వినోద్ కుమార్ బాగినేని ఆర్థిక సౌజన్యంతో చలివేంద్రానికి 9 వేలు విలువ చేసే వాటర్ డిస్పెన్సర్‌ను క్లబ్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ వేసవిలో తమ క్లబ్‌కు వాటర్ డిస్పెన్సర్ అందజేసిన వినోద్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. దాత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ప్రజలకు ఉపయోగపడే పలు రకాల సేవ కార్యక్రమాలు చేస్తున్నారని , ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువలన ప్రజలకు తాగు నీరు కోసం నా వంతుగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశానని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్ చంద్, వినోద్ కుమార్, భాను ప్రకాష్, సుజిత్, సురేష్ పాల్గొన్నారు.

ప్రతి వీధిలోనూ సిమెంట్ రోడ్లు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విధి వీధినా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పాత రాయచోటిలోని తోట వీధిలో రూ 26 లక్షల నిధులుతో పూర్తయిన సిసి రోడ్డు, డ్రెయినేజీలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, స్థానిక కౌన్సిలర్ గువ్వల లక్ష్మీదేవి, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలోని భట్టువీధికి చెందిన అన్వర్‌బాషా కుమార్తె వివాహం నిర్ణయించడంతో వారి కుటుంబ సభ్యులకు శనివారం అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ రూ.పది వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం అంటే భారం కాకూడదని ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలని తెలిపారు. సహాయం చేయడంలో ఉన్న పుణ్య కార్యక్రమం మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలీం, బేపారి జబివుల్లా ఖాన్ పాల్గొన్నారు.



విరాళాన్ని అందజేస్తున్న ముక్కా రూపానందరెడ్డి

ఆలయానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండల పరిధిలోని అనంతరాజుపేట పంచాయతీలో నూతన నిర్మిస్తున్న శ్రీ సాయిబాబా గుడికి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గ్రామస్తుల కోరికమేరకు ఫౌండేషన్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాల సాయం చేస్తామని వారు తెలిపారు. ముక్కా రూపానంద రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీనివాస కల్యాణం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిటిడి ఆధ్వర్యంలో శనివారం తాళ్లపాకలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని తాళ్లపాకలోని అన్నమయ్య ధ్యాన మందిరంలో కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. మొదట అన్నమాచార్యుల వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే సప్తగిరుల సంకీర్తనలు, గోష్టి గానం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస కళ్యాణాన్ని కనులవిందుగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, బొల్లినేని రామ్మోహన్ నాయుడు, తాళ్లపాక ఉప సర్పంచ్ సుమన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అగ్రహారంలో వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని అగ్రహారం గ్రామంలో గ్రామస్తులు వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని గత వారం రోజులుగా కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఉత్సవ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టారు.

సౌమ్యనాథుని సన్నిధిలో న్యాయమూర్తులు

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో చారిత్రాత్మక ప్రసిద్ధిగాంచిన నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆంజనేయ శ్రీనివాసమూర్తి, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక దర్శించుకున్నారు. ముందుగా నందులూరు జూనియర్స్ సివిల్ జడ్జ్ కె.లత ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి వివరించి ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, బార్ సెక్రటరీ గొబ్బిళ్ళ సుబ్బరామయ్య, జాయింట్ సెక్రెటరీ అనుదీప్ జయసింహ, వైస్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ అలీ, కోర్టు సిబ్బంది రమేష్, ప్రసాద్, తరుణ్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఈనెల 13 నుంచి జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్మీకిపురం జూనియర్ సివిల్‌కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి అసీఫాసుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంకు లోన్లు తదితర వాటిని పరిష్కరించుకోవడం కోసం లోక్ అదాలత్ ఒక చక్కటి వేదిక అన్నారు. అన్ని శాఖల అధికారులు, పోలీసులు కక్షీ దారులకు అవగాహన కల్పించి, అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నో ఏళ్లుగా కోర్టులు చుట్టూ తిరుగుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సుఖవంతమైన జీవితాలను గడపాలని ఆమె సూచించారు.

చింతపర్తి సెక్రటరీగా నాగేంద్ర బాబు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

చింతపర్తి మేజర్ పంచాయతీ సెక్రటరీగా నాగేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న పాండు రంగయ్య మండలంలోని టి.సాకిరేవుపల్లికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నాగేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా ఆస్పత్రి వైద్యునిగా డాక్టర్ సాయిచరణ్ బాధ్యతలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

డాక్టర్ చరణ్‌సాయి

స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి డాక్టర్‌గా ప్రజాశక్తి డివిజన్ ఇన్‌చార్జ్ ఎన్.చంద్ర కుమారుడు ఎన్.సాయిచరణ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు నారాయణ నందు ఎంబిబిఎస్ పూర్తి చేసి స్థానిక జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ పోస్టు భర్తీకి ఆహ్వానించడంతో అందులో అర్హత సాధించి డాక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా డాక్టర్ సాయిచరణ్ మాట్లాడుతూ గతంలో తాను కర్ణాటక రాష్ట్రంలో కోలార్ నందు గల జాలప్ప ఆసుపత్రి నందు క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశానని తెలిపారు. ఇది జిల్లా ఆసుపత్రి అయి నందు వలన ఇక్కడ రోగులు ఎక్కువగా వస్తుంటారని వారి ద్వారా మరింత అవగాహన పెంచుకునేందు ఉపయోగపడుతుందని తాను బావిస్తున్నట్లు తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందు కోసం కృషి చేస్తానని తెలిపారు.

పోలీసు భద్రత లేకపోవడం దారుణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే గరుడోత్సవంలో పోలీసు భద్రత కల్పించక పోవడం దారుణమని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. శుక్రవారం రాత్రి సమయంలో గరుడోత్సవం జరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవలసిన పోలీసు శాఖ వారు కానీ, ఎమ్మెల్యే గానీ ఎటువంటి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయ లేదని అన్నారు. కనీస బాధ్యతగా ఆలయ కమిటీ తో పోలీసు అధికారులతో సమావేశమై తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన కనీస బాధ్యత ఉందన్నారు. ఈ ప్రభుత్వం అన్ని విభాగాల్లోనూ వైఫల్యం చెందిందని, రాత్రి గరుడ గరుడోత్సవం ప్రారంభమైన కొద్దిసేపటికి స్థానిక ప్రసన్న వెంకటరమణ స్వామి గుడి ముందర కొంతమంది ఆకతాయిలు అనుచితంగా ప్రవర్తించారని అన్నారు. ఆకతాయిలను అరెస్టు చేయాలని డిమాడ్ చేశారు.

తాగునీటి ఉద్యమాన్ని విరమించిన పోరాట కమిటీ

ఓబులవారిపల్లి : తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఉద్యమాన్ని చేపట్టిన పోరాట కమిటీ సభ్యులు శనివారం ఉద్యమాన్ని విరమించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోరాట కమిటీ జెఎసి సలహాదారులు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్,కన్వీనర్ ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎపిఎండిసి సంస్థ మంగంపేట బ్రాంచ్‌లో కార్మి కుల కు తాగునీటి సరఫరా నిలిపివేయడంతో గత మూడు రోజులుగా కార్మికులు భోజన విరామ సమ యంలో గాంధేయ మార్గంలో పోరాట కమిటీ జెఎసి ఆధ్వర్యంలో నిరసన చేప ట్టారు. స్పందించిన ఎపిఎండిసి ఎండి కార్మికులు చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి గతంలో తాగు నీటిని సరఫరా చేసిన విధంగా ప్రతి ఒక్క సెక్షన్ కు పంపించి కార్మికుల దాహార్తిని తీర్చుతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎపిఎండిసి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బండారు భాస్కర్, సుగవాసి ప్రకాష్, దేవకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన విద్యార్థులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పదవ తరగతి పరీక్ష ఫలి తాల లో మండలం లోని ప్రభు త్వ పాఠ శాల విద్యా ర్థులు అత్య ధిక మార్కు లతో ఉత్తీర్ణులై ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఎంఇఒ రాజగోపాల్ మాట్లాడుతూ పది ఫలితాల్లో ఎపి మోడల్‌స్కూల్, జడ్‌పిహైస్కూల్ (తెలుగు), జడ్‌పిహెచ్ఎస్ రెడ్డివారిపల్లి, బాలినాయనిపల్లి, జడ్పీహెచ్ఎస్ (ఉర్దూ), కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి చెందిన 332 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 66.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి కే.పవన్‌కుమార్ 572 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. నిమ్మనపల్లి జడ్‌పి హైస్కూల్ (తెలుగు)కు చెందిన విద్యార్థినిలు సి.ఎన్ నిహారిక, పి.ప్రతిభ 570 మార్కులతో ద్వితీయ స్థానంలో, 569 మార్కులతో డి.శేషాద్రి తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు. పది పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఇఒ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థులు

తివేణి గాయత్రి పావని సందీప్

ప్రజాశక్తి-నందలూరు

మేడా యువరాజ్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్ ఎస్ సి ఫలితాలలో 600 మార్కులకు గాను బి. కృష్ణ నీలావతి 570, ఎన్. బిందు 570, సాధించారు. మరో 9 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారు. అలాగే మరో 25 మందికి 500 పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. ఆడపూరు గురుకుల పాఠశాల విద్యార్థులు ఆర్. త్రివేణి 507, పి.గాయత్రీ 505, కె.పావని 504 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మాధవి లత తెలిపారు. పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వి. సాయి కీర్తన553, కె. జోష్న 526, మార్కులు సాధించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి.లోకేష్ 525, పి.అక్షయ 506 మార్కులు సాధించారు. నందలూరు జడ్‌పిఉన్నత పాఠశాలలో ఎన్.సంధ్య 548, ఎస్.సోహం 528 మార్కులు సాధించారు. లేబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లక్ష్మీ రమణ548, ఎన్.స్వాతి 519 మార్కులు సాధించారు. టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్. ఇందు547, పి.పౌజియా540 మార్కులు సాధించినట్లు ఆయా ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఆల్విన్ మౌంట్ కార్మెల్ పాఠశాలలో భరత్ కుమార్ 582, సందీప్ 576, మేద 572, మేడా యువరాజ్ 565, ఇమ్రాన్ 565 మార్కులు సాధించారు.

ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా..

లతీఫ్

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో తొమ్మిది జడ్‌పి ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా బాలికల విద్యాలయం, వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు మొత్తం 11 పాఠశాలల నుంచి 395 మంది అభ్యర్థులు హాజరు కాగా, 231 మంది ఉత్తీర్ణత సాధించారు. 164 మంది విద్యార్థులు తప్పి నారు. మండ లంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డివారిపల్లి విద్యార్థిని ఎ.దివ్యశ్రీ 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి విద్యార్థి లతీఫ్ 557 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రమరాజుగారిపల్లె విద్యార్థిని సి.రెడ్డి ప్రవలిక 556 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు హాజరై 11 మంది విద్యార్థులు పాసై వంద శాతం సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డివారిపల్లి 87.5శాతం ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంధి వాండ్లపల్లి 86.3శాతం తృతీయ స్థానంలో నిలిచాయి. విద్యార్థులకు అధిక మార్కులు రావడానికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఎంఇఒ ఎం.గిరివరదయ్య అభినందించారు.

సాటిలేని ఆదీస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్

కలికిరి : పది ఫలితాల్లో ఆదీస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులు అత్యు త్తమ ఫలితాలు సాధిం చి తమకు సాటి లేరని మరో సారి నిరూ పిం చారు. ప్రవ ల్లిక 584 మార్కులు, ఎస్ అసిఫా 579 మార్కులు, సిద్దార్థ 565 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి మండలంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి ఇండియన్ పబ్లిక్ స్కూలుకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టారని కరస్పాండెంట్ ఆది నారాయణరెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఆదినా రాయ ణరెడ్డితో పాటు ప్రధానోపాధ్యాయులు మునీ శ్వర, పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.

సిద్ధార్థ విద్యార్థుల హవా

ప్రతి పరీక్ష ఫలితాల్లో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడి యం పాఠ శాల విద్యార్థులు హవా కొన సాగింది. వి. ఎస్. జీవన్ గణేష్ 575, ఎస్ ఐఎస్ఆర్ సోనం 572 మా ర్కులు, ఎస్. ఆయేషా 528 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సదానందరెడ్డి తెలిపారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి మిఠాయిలు పంచుకున్నారు.

ఫలితాల్లో పీలేరు శ్రీ చైతన్య విజయకేతనం

ప్రజాశక్తి-పీలేరు

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో పీలేరు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. శనివారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన పది ఫలితాలపై శ్రీ చైతన్య స్కూల్ ఏజియం డాక్టర్ ఎన్. శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సుమన్ గౌడ్, అకాడమిక్ డీన్ జానకీరామ్ స్పందించారు. శ్రీ చైతన్య స్కూల్ పీలేరు బ్రాంచ్ విద్యార్తులు వంద శాతం ఫలితాలు సాధించారన్నారు. ఎ.జ్ఞాపిక 593 మార్కులతో జిల్లా స్థాయిలో మూడవ స్థానం, పీలేరు పట్టణంలో ప్రథమ స్థానం, శ్రీ చైతన్య 50 బ్రాంచీల పరిధిలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. రాఫియా అఙ్మీ 587, ఆదిత్య 572, జాహ్నవి 571, లోహిత్ 570 మార్కులు పొందాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 593 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటిన ఎ.జ్ఞాపికను శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం తరఫున ప్రిన్సిపల్ సుమన్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఎజిఎం డాక్టర్ ఎ.శ్రీనివాసులు, అకడమిక్ డీన్ జానకిరామ్, ప్రైమరీ ఇంచార్జ్ సునంద, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందించారు.

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచారు.

మండల వ్యా ప్తం గా 673 మం ది విద్యా ర్థులు పరీ క్షలు రా యగా 340 మంది ఉత్తీ ర్ణత సాధించి నట్లు ఎంఇఒ బి.వెంకటేష్ నాయక్ తెలిపారు. రైల్వే స్టేషన్ వద్ద గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎం.సౌజన్య 576 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలవగా, బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.దీపిక 564 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, తాళ్లపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.జస్మిత559 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. కారంపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 15మంది పరీక్ష రాయగా 14 మంది ఉత్తీర్ణత సాధించి 93శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీ య స్థానంలో నిలిచిన విద్యార్థులతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజయ దుందుంభి

ప్రజాశక్తి -బి.కొత్తకోట

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఎంఇఒ రెడ్డిశేఖర్ పేర్కొన్నారు. మండలంలో మొత్తం పది ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా 58.42 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు. గతంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 8 నుంచి పరీక్షలలో తప్పిన విద్యార్థులకు ఆయా పాఠశాలల యందు ప్రత్యేక తరగతులు నిర్వహించబడునన్నారు. పరీక్షలలో తప్పిన విద్యార్థులు అందరూ ప్రత్యేక తరగతులకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

ప్రతిభ చాటిన గొల్లపల్లి హైస్కూల్ విద్యార్థిని

తల్లిదండ్రులతో యశశ్విని

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గొల్లపల్లి జడ్‌పి హైస్కూల్ చదువుతున్న శీలం వారిపల్లి పంచాయతీ కోటిరెడ్డిగారిపల్లెకు చెందిన విద్యార్థిని మిట్టపల్లి యశ్విని 582 మార్కులతో మండలంలో మొదటి ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు శ్రీనివాసులు రెడ్డి,రమాదేవి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సహకారాలు అందించడంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించారన్నారు.

విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులు

ప్రజాశక్తి-గాలివీడు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలుర ఉన్నత పాఠశాల నుంచి 118 మంది పరీక్షకు హాజరుకాగా 69 మంది ఉత్తీర్ణులు కాగా 49 మంది తప్పిపోయారు. 58.45 శాతం మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. వి.కాలేషా మస్తాన్‌వలి 569 మార్కుల్లో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచాడు. రాజేశ్వర్‌నాయక్ 568, డి.నవదీప్ 559, సద్దల విజయకుమార్ 532 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉన్నత పాఠశాల నుంచి 86శాతం విజయం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఒ.నిర్మల పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియంలో 78 మందికి 69 మంది విజయం సాధించారు తెలుగు మీడియంలో 41 మందికి 22 మంది విజయం సాధించినట్లు పేర్కొన్నారు. షేక్ నజరీన్ 566 మార్కులు, పద్మప్రియ 558, ఈశ్వరమ్మ 557, ఎస్ సిద్ధిఖ 555, ఎన్ హర్షిత 538, ఎస్ మిన్హా536, ఎస్.నిజామా ఫాతిమా 526, విశ్రావణి 519, ఎస్ సుచరిత 513, ఎస్ ఆయిషా 513, పి.లేకియా 511, వై. శైలజ509, 500 పైన 12 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల యందు శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలి తాల్లో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలి పారు. ఆదర్శ పాఠశాలలో మొత్తం విద్యార్థులు పరీక్షకు 100 మంది హాజరవుగా 88 మంది ఉత్తీర్ణులయ్యారని 12 మంది మాత్రమే తప్పారని తెలిపారు. పాఠశాలకు 88 శాతం ఉత్తీర్ణత శాతం వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలిపారు. మండల టాపర్ గా ఆదర్శ పాఠశాల కి చెందిన వి. లక్ష్మి అక్షయ 580 మార్కులతో, అదేవిధంగా పి. వైభవిలక్ష్మి 579, పి.బ్రాహ్మణి 579 మార్కులతో మండలంలో రెండో స్థానంలో నిలిచారు. 500 పైచిలుకు మార్కులు 22 మందికి వచ్చాయని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

మండలంలో 71.58 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో 71.58 శాతం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తెలిపారు. మండలంలో ఐదు జడ్‌పిహెచ్ఎస్, నాలుగు ప్రయివేట్ పాఠశాలలు, ఒక ఆదర్శ పాఠశాల, కెజివి ఒకటే అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 373 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 267 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఆదర్శ పాఠశాల విద్యార్థిని వెంకటలక్ష్మి 570 మార్కులు సాధించి మండల టాపరు సాధించింది.

దివ్యతేజ స్కూల్ విజయకేతనం

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణ పరిధిలోని దివ్యతేజ స్కూల్ విద్యార్థులు పది ఫలితాలలో విజయ కేతనం ఎగురవేశారు. దివ్య తేజ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరరావు మాట్లాడుతూ వేదశ్రీ అనే విద్యార్థి మార్కులు, జ్యోత్స్న 577 మార్కులు, హాజిరా 570 మార్కులు సాధించినట్లు తెలిపారు. అంత కాకుండా 550 పైన 14 మంది, 500 మార్కులు 37 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.

'పది' ఫలితాల్లో శ్రీభువన విజయం

పీలేరు : పది ఫలితాల్లో పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ విద్యాసంస్థ కీర్తి, ప్రతిష్టలను పెంచారని కరస్పాండెంట్ ఉమా రమా దేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ శనివారం విడుదల చేసిన పది ఫలితాల్లో పసల మాన్విత రెడ్డి - 589, సిరిగల, మునికేతన573, లాలారామ్‌రీతు 570, మార్కులు సాధించి టాపర్లుగా పిలిచారన్నారు. 18 మంది విద్యార్థులు 500కు పైచిలుకు మార్కులు సాధించారని అన్నారు. 400కు పైగా మార్కులు సాధించిన వారు 16 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు.

టాపర్‌గా నిలిచిన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

'పది' ఫలితాల్లో శ్రీచైతన్య 'టౌన్ ఫస్ట్'

ప్రజాశక్తి-రాయచోటి

పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పట్టణ టాపర్స్‌గా నిలిచారు. ఏప్రిల్‌లో నిర్వహించిన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో కె.సాయిలితేష్‌రెడ్డి 591 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచారు. గూటం యశశ్వి టౌన్ సెకండ్ టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా టాపర్స్‌ను కడప డివిజన్ ఎజియం డి.రమణయ్య, ఆర్ఐ పి.మహబూబ్ బాషాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 580 మార్కులకు పైబడి 22 మంది విద్యార్థులు 570 కి పైబడి 42 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమకు ఎదురులేదని నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జి.సుబ్బోజి, శివార్జునరెడ్డి, ప్రసన్నకుమారి, రాధిక, కో-ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్స్ జీవానందం, ప్రతాప్ డీన్లు నాగనరేంద్ర, సురేష్, నాగార్జున ప్రసాద్, ఇన్‌ఛార్జిలు హరీష్, రెడ్డివరప్రసాద్, ఎఒలు వెంకట్రాజు రవి, ధన, రామనాథరెడ్డి పాల్గొన్నారు.

పివిజిపల్లె టాపర్‌గా గోపన ప్రసన్న

పుల్లంపేట : మండలం పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని గోపన ప్రసన్న 537 మార్కులతో పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు కెకృష్ణవేణి తెలిపారు. రామసముద్రం గ్రామానికి చెందిన గోపన సుభాషిణి, రవి దంపతుల కుమార్తె అయిన ప్రసన్న మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడంపట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

మార్కులు సాధించిన మహమ్మద్ సాధిక్, పులి మేఘన, చంద్రిక, నవీన్.

టాపర్‌గా మహమ్మద్ సాధిక్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని చింతపర్తి శ్రీ విద్యాజ్యోతి చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్ విద్యార్థి మహమ్మద్ సాధిక్ 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన పులి మేఘన 574 మార్కులతో మండల రెండవ స్థానంలో నిలవగా, స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన చంద్రిక 570 మార్కులు, స్థానిక స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియంస్కూల్‌కు చెందిన నవీన్ 570 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలవగా, స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీసాంత్ 567 మార్కులు సాధించినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు. మండలంలో మొత్తం 517 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 371 మంది విద్యార్థులు పాస్ కాగా, 156 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

బూన్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని బూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం కనబరిచినట్లు కరస్పాండెంట్ శంకర్, ప్రిన్సిపల్ రమాదేవిలు మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకుగాను కె.సుప్రజ - 589, జి.అరుణ్ కుమార్571, స.సాయివికాష్ 552, బి.నిక్షిత 545, వై.లహరి-530, ఎస్.కీర్తన 528, ఎస్.తస్లీమ్ 527, ఎం.అంజలి519, కె.రెడ్డి హర్ష506 మార్కులు సాధించి సత్తాచాటడం జరిగిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ,ఉపాధ్యాయుల నిర్విరామ కృషి తల్లిదండ్రుల సహకారంతోనే ఇంత అద్భుత ఫలితాలు సాధించడం జరిగిందన్నారు.ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.అదేవిధంగా 589 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన కె.సుప్రజను పాఠశాల ఆవరణంలో అభినందించారు.

'పది'లో 60 శాతం ఉత్తీర్ణత

చిట్వేలి : మండల పరిధిలోని స్థానిక సాయి వికాస్ విద్యాసంస్థలో చదివే శ్రావ్య పదవ తరగతి పరీక్షలలో 589 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలో 365 మంది పరీక్షలు రాయగా 248 మంది ఉత్తీర్ణత సాధించారు .అందులో చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన స్పందన 575 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎఇఒ తెలిపారు.

ములకలచెరువులో 48 శాతం..

ములకలచెరువు : మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లో పది పరీక్ష ఫలితాల్లో 48 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలం మొత్తం 482 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 230 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బురకాయలకోట గురుకుల పాఠశాలకు చెందిన కె. హర్షిత 581 మార్కుల సాధించి మండలం మొదటి స్థానంలో నిలిచింది. మోడల్‌స్కూలుకు చెందిన జి.నిఖిల 580 మార్కులతో, రెండో స్థానం, సోంపల్లి జడ్‌ప హైస్కూల్‌కు చెందిన యం.దినేష్ 559 మార్కులు సాధించి మండలం మూడోస్థానం, బురకాయలకోట జెడ్పీ హైస్కూల్కు చెందిన వి.జాన్మిమ్బాను 517 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచింది. బురకాయలకోట జడ్‌పిహైస్కూల్ 50 శాతం, దేవులచెరువు జడ్‌పి హైస్కూల్ 58 శాతం, ములకలచెరువు జడ్‌పి హైస్కూల్ 35 శాతం, కస్తూరిభా పాఠశాల 80 శాతం, బురకాయలకోట గురుకుల పాఠశాల 64 శాతం, సోంపల్లి జడ్‌పిహైస్కూల్ 34 శాతం, చౌడసముద్రం జడ్‌పి హైస్కూల్ 36 శాతం, మోడల్స్కూల్ 58 శాతం సాధించారు.

తంబళ్లపల్లిలో 73.28 శాతం..

పది పరీక్షల ఫలితాల్లో తంబళ్లపల్లి 73.28 శాతం ఫలితాలు సాధించింది బలకవారిపల్లె ఉన్నత పాఠశాల వంద శాతంఫలితాలు సాధించింది. కన్యమ డుగు 82, ఎపి మోడల్ స్కూల్ 80, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ 78, రేణి మాకులపల్లి 75శాతం, తంబళ్లపల్లి ఉన్నత పాఠశాల 70శాతం, గోపి దీన్నే పాఠశాల 73% కోసవారిపల్లె ఉన్నత పాఠశాల 68%, కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల 67శాతం , గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో కేవలం 31 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఇఒ త్యాగరాజు తెలిపారు. మోడల్ స్కూల్లో బాలికలు మండల స్థాయిలో ప్రతిభ చాటి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచారు. డి.పల్లలి 576మండల టాపర్‌గా నిలిచారు. బి.మైథిలి 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యా ర్థులను ఎంఇఒ త్యాగరాజు, ఎంపిడిఒ ఆనంద్‌కుమార్, తహశీల్దార్ కళావతి, పాఠశాల చైర్మన్లు సలీం, విద్యార్థులను అభినందించారు.

రామసముద్రం : రామసముద్రం మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని కె. సుస్మిత 554 మార్కులతో మండలంలో మొదటిస్థానంలో నిలిచింది. చెంబకూరు పాఠశాల విద్యార్థిని తేజోవతి 548 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. రామసముద్రం పాఠశాల విద్యార్థిని మోహరునిషా 507 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. మట్లవారిపల్లి పాఠశాల విద్యార్థిని డి.పూజిత 522 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. కెసిపల్లి పాఠశాల విద్యార్థిని జమున 547 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. అరికెల పాఠశాల విద్యార్థిని సి.పవిత్ర 541 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని జి.రేఖ 519 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిందని మండల విద్యాశాఖ అధికారిని హేమలత తెలిపారు.